


క్రైస్తవ మాసపత్రిక
క్రీ పా వాక్యము
www.preachers training school.in
ఏప్రిల్
2025
SONY

Editor:
**Dr. K.G. Kumar,** Founder, President & Director, Preachers Training Schools

ఈ సంచికలో . . .

1. ఉపవాసము - పి. చంద్రశేఖర్
2. క్రీస్తు ఆత్మ క్రైస్తవునియందు నివసించును - డి. శ్రీధరరావు
3. ఓ జీవన నేస్తమా జాగ్రత్త ! - 138 - కె. సంధ్యారాణి
4. సత్యమార్గము దూషింపబడుట ఎందువలన? - కె.జి. కుమార్

## OWNERSHIP INFORMATION:


| | | |
|---|---|---|
| Publisher | : | Dr. K.G. Kumar |
| Printer | : | Mr. G. Venkateswarao |
| Owner | : | Dr. K.G. Kumar |
| Printing Press | : | Near Pindala Tank<br>Jawahar Street<br>Kakinada-533003 |
| Place of Publication | : | Turangi, Kakinada-533 016<br>D.No.7-113, Ravindranagar,<br>Turangi, Kakinada-533 016,<br>E.G.Dist., A.P., |
| Periodicity of Publication<br>& Language | : | Monthly, Telugu & English |
| Nationality | : | Indian |


సింగిల్ కాపీ : 20/- సంవత్సరపు చందా : 200/- జీవితకాలపు చందా : 1500/-

మీచందాను ఈ దిగువ బ్యాంకు అకౌంట్కైనను పంపవచ్చును

**ది సౌత్ ఇండియన్ బ్యాంక్, కాకినాడ**

RTGS Code: SIBL0000126, అకౌంట్ నెం. 0126053000006977

ఫోన్ పే నెం. 9441754711

కృపావాక్యము మాసపత్రిక కావలసినవారు చందా పంపవలసిన చిరునామా
ఎడిటర్, కృపావాక్యము cell: 9849031095, 9441754711
రవీంద్రనగర్, తూరంగి
కాకినాడ-533016, తూ.గో.జిల్లా, ఆం.ప్ర., ఫోన్: 2342125
Email: kedarisetti_2000@yahoo.com
Website: www.preacherstrainingschool.in

# కృపావాక్యము

CHURCH OF CHRIST

Pleading for the Unity of Brotherhood

క్రీస్తుసంఘము. మత్త. 16:18, ఎఫె. 1:22,23, కొల. 1:18,24, రోమా 16:16

సంపుటి 28 | ఏప్రిల్ 2025 | సంచిక 4


## ఉపవాసము
## (Fasting)


పి. చంద్రశేఖర్, M.A., B.D.
PT School 9666526240


I. ప్రభువునందు ప్రియమైన "కృపావాక్యము" పాఠకులందరికి నా శుభవందనములు. ప్రభువైన క్రీస్తు ద్వారా తండ్రియైన దేవునికి కృతజ్ఞతాస్తుతులు తెలియజేయుచున్నాను. ఉపవాసము అనగా భోజనమును విసర్జించుట, మనస్సును చిన్నపుచ్చుకొనుట, ప్రాణములను ఆయాసపరచుకొనుట (యెష. 58:3) ప్రాణమును దుఃఖపరచుకొనుట (లేవి. 16:29,31; 23:27,29) అని అర్థము. మోషే ధర్మశాస్త్రమునందు ప్రాయశ్చిత్తార్థ దినమున మాత్రము ఉపవాసము చేయవలెనను ఆజ్ఞ గలదు. సంఖ్యా 29:7 గాని ఇతర సమయములలో ఉపవాసముండవలెనను నియమమున్నట్లు కనబడదు. ఇందుచేతనే ప్రాయశ్చిత్తార్థ దినమును సూచించుటకు ఉపవాస దినము అను మాటను వాడుచు వచ్చిరి (అపో.కా. 27:9). మోషే (నిర్గమ 34:28, ద్వితీ. 9:9,16) ఏలియాలు (1 రాజులు 19:8) దేవుని ప్రత్యక్షత కొరకు సిద్ధపడు నిమిత్తము ఉపవాసము చేసిరి. "మోషే నలుబది (40) రేయింబగళ్లు యెహోవాతో కూడ అక్కడ నుండెను. అతడు భోజనము చేయలేదు నీళ్లు త్రాగలేదు; అంతలో ఆయన ఆ నిబంధన వాక్యములను అనగా పది ఆజ్ఞలను ఆ పలకలమీద వ్రాసెను" (నిర్గమ 34:28). ఏలియా ప్రవక్త నలువది రాత్రింబగళ్లు ప్రయాణము చేసి, దేవుని పర్వతమని పేరు పెట్టబడిన

హోరేబునకు వచ్చెను (1 రాజు. 9:8). "నలువది దినములు నలువది రాత్రులు ఉపవాసముండిన పిమ్మట ఆయన ఆకలిగొనగా" (మత్త. 4:2) క్రీస్తు 40 దినములు ఉపవాసముండెను. యెరూషలేము గోడలు పడిపోవుటవలన దుఃఖించిన నెహెమ్యా ఉపవాసముండెను (నెహె. 1:4). పాడైపోయిన యెరూషలేము గోడలను పునరుద్ధరించుటకు దేవుని సహాయము కొరకు తన ప్రాణమును ఆయాసపరచుకొనెను. ఎజ్రా కాలములోను, ఎస్తేరు కాలములోను యూదులు దేవుని సహాయము పొందుటకొరకు ఉపవాసము చేసిరి (ఎజ్రా 8:21; ఎస్తేరు 4:16). యూదులు తమ నడవడికను క్రమపఱచుకొనుట మాని ఉపవాసము చేయుట ఒక పుణ్యకార్యమని ఎంచి శ్రమలు, దుఃఖములు, విచారముల నుండి తప్పించుకొనుటకిది ఒక సాధనగానెంచి ఉపవాస దినములను ఏర్పరచుకొనిరి గాని అట్టి ఉపవాసములు దేవునికి అసహ్యమైనవి (యెష. 58:1-7, యిర్మీ. 14:12, యోవేలు 2:12-13, జెక. 7:5) అని ప్రవక్తలు ఖండించిరి. "మేము ఉపవాసముండగా నీవెందుకు చూడవు? మేము మా ప్రాణములను ఆయాసపరచుకొనగా నీవెందుకు లక్ష్యపెట్టవు? అని అందురు మీ ఉపవాస దినమున మీరు మీ వ్యాపారము చేయుదురు. మీ పనివారిచేత కఠినమైన పని చేయించుదురు మీరు కలహపడుచు వివాదము చేయుచు అన్యాయముగా గుద్దులాడుచు ఉపవాసముందురు" (యెష. 58:1-4). "వారు ఉపవాసమున్నప్పుడు నేను వారి మొఱ్ఱను వినను; వారు దహనబలినైయైనను నైవేద్యమైనను అర్పించునప్పుడు నేను వాటిని అంగీకరింపను ఖడ్గమువలనను క్షామమువలనను తెగులువలనను వారిని నాశనము చేసెదను" (యిర్మీ. 14:12).

**II.** మత్త. 6:16-18 వచనములలో యేసుప్రభువు కొండమీద చేసిన ప్రసంగములో వ్యక్తిగత భక్తిని గూర్చిన మూడు రకములైన హెచ్చరికలను నిచ్చారు.
1) ధర్మము చేయుటను గూర్చి 2) ప్రార్థన చేయుటను గూర్చి 3) ఉపవాసముండు విధానమును గూర్చి వివరించెను.
యేసు చేసిన ప్రసంగములో ఉపవాసం ఉండాలి అని గాని ఉండనక్కర్లేదని గాని ఆజ్ఞాపించలేదు. ఏదో ఒక సమయంలో ఉపవాసముందురని ఆయన యెరిగియున్నట్లు కనబడుచున్నది. మనం ఉపవాసము ఉండనవసరము లేదని ఆయన చెప్పలేదు. ఉపవాసము ఉండే సరియైన విధానాన్ని గూర్చి ఆయన బోధించారు. "మీరు

ఉపవాసము చేయునప్పుడు వేషధారులవలె దుఃఖముఖులై యుండకుడి; తాము ఉపవాసము చేయుచున్నట్టు మనుష్యులకు కనబడవలెనని వారు తమ ముఖములను వికారము చేసికొందురు; వారు తమ ఫలము పొందియున్నారని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను. ఉపవాసము చేయుచున్నట్టు మనుష్యులకు కనబడవలెనని కాక, రహస్యమందున్న నీ తండ్రికే కనబడవలెనని, నీవు ఉపవాసము చేయునప్పుడు నీ తల అంటుకొని, నీ ముఖము కడుగుకొనుము. అప్పుడు రహస్యమందు చూచుచున్న నీ తండ్రి నీకు ప్రతిఫలమిచ్చును" (మత్త. 6:16-18).

## III. ఉపవాసం ఎందుకు ఉంటారు?

1. ఒకని జీవితములో ఉన్న పాపాన్ని ఎదుర్కొనుటకు
2. తన భక్తి జీవితమునకు కలుగు ఆటంకములను జయించుటకు
3. శోధనలను జయించుటకు, ఒకడు ఉపవాసముండవచ్చును
4. ఒకని మనస్సు దుఃఖముతో నిండియున్నప్పుడు-భోజనమువైపు మనస్సు లాగదు. దుఃఖము ఉపవాసము రెండు అక్కాచెల్లెలవలె కలసి ఉంటాయి.
5. ఉపవాసముంటే అందరికి తెలియజేయవలెనా? తెలియజేయకూడదు
6. నేను ఉపవాసమున్నాను అని మనుష్యులకు తెలియజేసినట్లయితే అది ఏమగును? వేషధారణ అవును.
7. ఉపవాసము మతసంబంధమైన ఆచారముగా చేయుమని దేవుడు తన ప్రజలకు చెప్పెనా? దేవుడు తన ప్రజలకు ఎన్నడూ ఆజ్ఞాపించలేదు.

పరిశుద్ధ గ్రంథమును మనం చదువుచుండగా దేవుని ప్రజలు (ఇశ్రాయేలీయులు) వివిధ సమయాల్లో వివిధ కారణాలనుబట్టి ఉపవాసముండినట్లు చూడగలము (జెక. 8:19). ఇశ్రాయేలీయులు ఉపవాసము 4వ నెల, 5వ నెల, 7వ నెలలో, 10వ నెలలో ఉపవాసముండెడివారు (జెక. 8:19). ఈ ఉపవాసములు ఇశ్రాయేలీయులు ఉత్సాహముగా ఉండుటను, సంతోషముగా ఉండుటను అవి మనోహరమైన పండుగలైనవి.

## IV. నేడు క్రైస్తవులు ఉపవాసము ఉండవచ్చునా?

అప్పుడు యోహాను శిష్యులు ఆయన యొద్దకు వచ్చి-పరిసయ్యులును, మేమును

తరచుగా ఉపవాసము చేయుచున్నాము గాని నీ శిష్యులు ఉపవాసము చేయరు; దీనికి హేతువేమని ఆయనను అడుగగా! యేసు-పెండ్లికుమారుడు తమతో కూడ నుండు కాలమున పెండ్లియింటివారు దుఃఖపడగలరా? పెండ్లి కుమారుడు వారియొద్దనుండి కొనిపోబడు దినములు వచ్చును.

అప్పుడు వారు ఉపవాసము చేతురు (మత్త. 4:1-2, 9:14-15) ఉపవాసముండుటను యేసు వ్యతిరేకించలేదు అలాగని ఖచ్చితముగా దానిని ఆచరించవలెనను ఆజ్ఞాపించలేదు. అది మన వ్యక్తిగత నిర్ణయమునకు విడిచిపెట్టెను. నేడు కొందరు మార్చి నెల మొదలుకొని ఏప్రియల్ నెల వరకు Lent days అని అనగా శ్రమల దినములని 40 రోజులు ఉపవాసముండెదరు. క్రిస్మస్, ఈస్టర్ మొదలగు పండుగలను గూర్చి బైబిల్ బోధించుటలేదు. క్రీస్తు బోధలను ప్రక్కనపెట్టి కొందరు మనుష్యులు కల్పించిన సిద్ధాంతములను, ఆచారములను ఆచరిస్తూ దేవునిని వ్యర్ధముగా ఆరాధించుచున్నారు (మత్త. 15:7-9). యేసు బాప్తిస్మము పొందిన తరువాత తన పరిచర్య ప్రారంభించక మునుపు అపవాదిచేత శోధింపబడుటకు ఆత్మవలన అరణ్యమునకు కొనిపోబడెను. నలువది దినములు నలువది రాత్రులు ఉపవాసముండెను (మత్త. 3:16-17, 4:1-2). ప్రియులారా మీరు గమనించండి క్రీస్తు సిలువ మరణమునకు ముందు ఉపవాసముండలేదు. క్రైస్తవులు కేవలం 40 రోజులు మాత్రమే శ్రమలదినములని ప్రకటించుట బహువిడ్డూరంగా ఉంది. క్రైస్తవ జీవితములో శ్రమలు, నిందలు, అపనిందలు, అవమానములు ఎప్పుడైన, ఎక్కడైనా కలుగవచ్చును. వాటిని ధైర్యముగా ఎదుర్కొనుటకు ఎల్లప్పుడూ సిద్ధపడి యుండవలెను (1 పేతు. 4:12-13, 15-16). కనుక ప్రియమైన పాఠకులారా ఉపవాసము చేయాలా వద్దా అనేది మీ వ్యక్తిగత నిర్ణయము. యెష. 58:6-8 వచనముల ప్రకారము (1) నీ ఆహారము ఆకలిగొనినవారికి పెట్టుటయు (2) నీ రక్తసంబంధికి ముఖము తప్పింపకుండుటయు (3) దిక్కుమాలిన బీదలను నీ యింట చేర్చుకొనుటయు (4) వస్త్రహీనుడు నీకు కనబడినప్పుడు వానికి వస్త్రములిచ్చుటయు ఇదియే దేవునికి ఇష్టమైన ఉపవాసము. ఇట్టి ఉపవాసమును ఆచరించుదము. మీకు నా వందనములు.

***

# క్రీస్తు ఆత్మ క్రైస్తవునియందు నివసించును

ఓ. శ్రీధరరావు, M.A.,
PT School 9154927278

**మూలవాక్యము:** రోమా 8:9-14

**పరిచయము:** రోమా పత్రిక 8వ అధ్యాయమునందు ఈ పత్రిక అంతటిలో ఎంతో ప్రాముఖ్యత ఉన్నది. ఇందు పౌలు తెలిపిన విషయములు మనలను క్రీస్తులో బలపర్చుటకు ఎంతో ఉపయోగపడును.

## I. క్రైస్తవునిలోనికి క్రీస్తు ఆత్మ ఏలా ప్రవేశిస్తుంది?

ఎ) సువార్తకు విధేయుడగుట ద్వారా బాప్తిస్మము పొందుట ద్వారా పరిశుద్ధాత్మ వరమును పొందుట ద్వారా. అపొ.కా.2:38

బి) ఆత్మమూలముగా, నీటిమూలముగా జన్మించుట ద్వారా. యోహా. 3:1-5

సి) దేవుని ఆత్మ మనలో నివసించుచున్నది. రోమా 15:13

డి) దేవుని ఆత్మ మీలో నివసించిన యెడల ఆత్మస్వభావము గలవారు. రోమా 8:9

## II. ఆత్మ స్వభావము గలవారు క్రైస్తవులు

ఎ) శరీర స్వభావము గలవారు కారు. గలతీ 2:20

బి) క్రీస్తు మీతో ఉన్న యెడల మీ శరీరము పాపవిషయమై మృతమైనది. 1 యోహా. 1:7-9

సి) ఆత్మ నీతి విషయమై జీవించుచున్నది. రోమా 8:10

డి) చావునకు లోనైన మీ శరీరములను మీలో నివసించుచున్న తన ఆత్మ ద్వారా జీవింపజేసెను. రోమా 8:11v

ఇ) ఆత్మచేత శారీరక క్రియలను చంపిన యెడల మీరు జీవించెదరు. రోమా 8:11

ఎఫ్) దేవుని ఆత్మచేత నడిపించబడుటవలన వారు దేవుని కుమారులు అనబడుదురు.

## III. పాపము నుండి విడుదల పొందేవారికి కలిగే ఆశీర్వాదములు

ఎ) దేవుని ఆత్మ నడిపింపు. రోమా 8:15a

బి) దేవుని కుమారులగు భాగ్యము. 8:15b

సి) దేవుని అబ్బా తండ్రి అని పిలిచే భాగ్యము. 15v

డి) మనము పిల్లలమని ఆత్మ తానే మన ఆత్మతో కూడా సాక్ష్యమిచ్చుట. 16v

## IV. క్రైస్తవునిలో పరిశుద్ధాత్మని కార్యములు 8:26-29

ఎ) ప్రార్ధనయందు సహాయము

బి) పరిశుద్ధుల పక్షమున విజ్ఞాపనము చేయుట

సి) ఆత్మయు మన బలహీనతలలో మనకు సహాయము చేయును. 26-28

డి) ఒక్క ఆత్మయందు బాప్తిస్మము పొందితిమి. ఒక్క ఆత్మను పానము చేసినవారు. 1 కొరి. 12:13

ఇ) కాబట్టి ఆత్మతో ప్రార్ధన చేతుము మనస్సుతో ప్రార్ధన చేతును. 1 కొరి. 14:5

## V. దేవుని చిత్తప్రకారము పరిశుద్ధాత్మ ద్వారా ప్రార్ధన చేయుట. 1 యోహా. 5:4

ఎ) పరిశుద్ధాత్మతో ప్రార్ధన చేయుచూ. యూదా 1:20

బి) సమస్తము క్రమముగా జరుగనియ్యుడి. 1 కొరి. 14:33

సి) ప్రభువైన క్రీస్తువలే మన ఆత్మను తండ్రికి అప్పగించుకొనవలెను. మార్కు 14:36-38

ఈ గిన్నె నాయొద్ద నుండి తొలగిపోవలెనని .... నీ చిత్తప్రకారము అని ప్రార్ధించెను.

డి) మనము కుమారులై యున్నందున తన ఆత్మను దేవుడు మన హృదయము లోనికి పంపెను. గలతీ 4:6

ఇ) వాగ్దానము చేయబడిన ఆత్మచేత ముద్రింపబడితిమి. ఎఫె. 1:13

## VI. దేవుని ఆత్మచేత నడిపింపబడుట. గలతీ 5:16, 2 తిమో. 3:16-17

ఎ) ఆత్మచేత నడిపింపబడుట. గలతీ 5:16-17

బి) దైవావేశమువలన కలిగిన వాక్యము అనుకరించి నడుచుకొనుట. 2 తిమో. 3:16-17

సి) దేవుని వాక్యము పాదములకు దీపము, త్రోవకు వెలుగై యున్నది. కీ. 119:105

డి) సత్యస్వరూపియైన ఆత్మ సర్వసత్యములోనికి నడిపించును. యోహా. 14:15

ఇ) ప్రభావముతో ప్రభువాక్యము ప్రభలమై వ్యాపించెను. అపో.కా. 19:11-20

ఎఫ్) ఆత్మ నీతి విషయమై జీవము కలిగియున్నది. రోమా 8:10

జి) యేసుక్రీస్తుయొక్క జీవము ఆత్మద్వారా మనయందు జీవించుచున్నది. 2 కొరి. 4:10

“యేసును లేపినవాని ఆత్మ మీలో నివసించిన యెడల మృతులలో నుండి యేసును లేపినవాడు చావునకు లోనైన మీ శరీరములను కూడా మీలో నివసించుచున్న తన ఆత్మ ద్వారా జీవింపజేయును” రోమా 8:11, ఎఫె. 2:1-2, కొల. 2:13

ఇవన్నియు క్రీస్తు ఆత్మ మనలో నివసించుటద్వారా కలిగే గొప్ప ప్రయోజనములు. కావున ఆ ఆత్మ కలిగినవారమై దేవునికి ప్రీతికరమైన సేవ చేయుదుము. హెబ్రీ 12:29

అట్టి కృప భాగ్యము దేవుడు అందరికి అనుగ్రహించును గాక.

అందరికి వందనములు

***

## ఓ జీవన నేస్తమా జాగ్రత్త!-138

కె. సంధ్యారాణి, B.A.
పి.టి.స్కూల్

కృపావాక్యము చదువరులకు నా హృదయపూర్వక వందనములు తెలియజేస్తూవున్నాను.

ఈ నెల సంచికలో మనం యౌవ్వన స్త్రీల అలంకరణ, వారి మాదిరిని గూర్చి నేర్చుకొందాము.

మొర్దెకై తన కుమార్తెగా స్వీకరించుకొనిన తన పినతండ్రియైన అబీహాయిలు కుమార్తెయగు ఎస్తేరు రాజునొద్దకు వెళ్లుటకు వంతు వచ్చినప్పుడు స్త్రీలను కాయు రాజుయొక్క షండుడైన హేగే నిర్ణయించిన అలంకారముగాక ఆమె మరి ఏమియు

కోరలేదు. ఎస్తేరును చూచిన వారందరికి ఆమెయందు దయపుట్టెను. ఈ ప్రకారము ఎస్తేరు రాజైన అహష్వేరోషు ఏలుబడియందు ఏడవ సంవత్సరమున టెబేతు అను పదియవ నెలలో రాజు నగరులోనికి అతనియొద్దకు పోగా స్త్రీలందరికంటె రాజు ఎస్తేరును ప్రేమించెను, కన్యకలందరికంటె ఆమె అతనివలన దయా దాక్షిణ్యములు పొందెను. అతడు రాజ్యకిరీటమును ఆమె తలమీద ఉంచి ఆమెను వష్తికి బదులుగా రాణిగా నియమించెను (ఎస్తేరు 2:15-17).

ప్రియులారా యౌవ్వనురాలైన ఎస్తేరును మనం గమనించినప్పుడు ఆమె ఒక సాధారణమైన అమ్మాయి. అయితే రాజుగారికి భార్య అవుటకు కొన్ని అర్హతలు వుంటాయి కనుక ఆయనను వివాహము చేసుకొనుటకు వచ్చిన అనేకమంది స్త్రీలు కూడా శరీరసంబంధముగానే ఆలోచన చేసి వారు వివిధ సుగంధ ద్రవ్యములతో, పరిమళ తైలములతో వారిని శుద్ధిచేసుకొని అనేకమైనటువంటి వస్తువులతో వారిని అలంకరించుకొని రాజునొద్దకు పోయిరి. కారణమేమనగా రాజుకి ఎవరైతే అందముగా కనిపిస్తారో వారిని వివాహము చేసుకుంటాడని ఆశించిరి.

ప్రియులారా ఎస్తేరు మాత్రము అలాగున లేదు. ఆమె హేగే నిర్ణయించిన అలంకారముగాక మరి ఏమియు కోరలేదు ఎందుకనగా ఆమె విధేయత, దీనమనస్సు అనేటువంటి వస్త్రాలను అలంకరించుకున్నది. కనుకనే రాజుగారికి ఎస్తేరుపై దయ కలిగింది.

దీనికిగల కారణం దేవుడే ఎందుకనగా మనుష్యులు పై రూపమును లక్ష్య పెట్టుదురు కానీ దేవుడు హృదయాన్ని పరిశీలించేవాడు కానీ ఆయన పై రూపమును లక్ష్యపెట్టువాడు కాడు.

ప్రతి యౌవ్వనస్తురాలు ఎస్తేరును మాదిరిగా తీసుకోవాలి. ఎందుకనగా ప్రతి ఒక్కరు కూడా సినిమా హీరోయిన్లు ఏ బట్టలు వేస్తే వారిలాగుననే జడలు వేసుకొనుట, బట్టలు వేసుకొనుట చేస్తున్నారు పైపెచ్చు ఇది ఇప్పుడు ట్రెండ్ అంటున్నారు. హీరోయిన్స్ రకరకాల మోడల్ డ్రస్సులు ఎందుకు వేసుకుంటారు అంటే అది వారి వృత్తి. డైరెక్టర్ చెప్పినట్లుగా చేయకపోతే వారికి డబ్బులు రావు. అందుకు కూటికొరకు కోటి విద్యలలో వారు ఈ వృత్తిని ఎంచుకొన్నారు. అలాగుననే మగపిల్లలు అంతే హీరోలను చూసి పిలకలు పెంచుకోవటం, చిరిగిన ఫ్యాంట్లు

వేసుకోవటం చేస్తున్నారు.

నిజముగా నేటి తరములో యౌవ్వనులస్థులను చూస్తుంటే చాలా సిగ్గుగా అనిపిస్తుంటుంది. కారణం వారి బాష, వారి వస్త్రధారణ. కనీసం తల్లిదండ్రులు కూడా ముఖ్యముగా క్రైస్తవ తల్లిదండ్రులు కూడా బిడ్డలకు చెప్పుటలేదు. అతి గారాబం చేసి మా అమ్మాయికి నచ్చిన డ్రెస్సు కొనివ్వకపోతే ఆమె బాధపడుద్ది అని అంటున్నారు. కానీ చిన్నతనము నుండే వారిని దేవుని భయముతో పెంచాలి అని ఏ ఒక్క తల్లిదండ్రులు అనుకోకపోవుట చాలా సిగ్గుచేటు.

ఆఖరికి పెద్దవాళ్లు కూడా ఒకరితో ఒకరు పోటీపడి నగలు పెట్టుకొనుట, చీరలు ధరిస్తారు కానీ నా హృదయము దేవునికి అంగీకారముగా వుందా లేదా అనేది ఎవరూ ఆలోచన చేయరు.

ప్రియసోదరీ ఎస్తేరుయొక్క హృదయం దేవునికి అంగీకారముగా వున్నది కనుకనే ఆమెను దేవుడు రాణిని చేసాడు. ఎంతటి గొప్ప కార్యము ఆమె జీవితములో జరిగిందో చూశారా. ఒక సామాన్యురాలిని దేవుడు రాణిని చేసాడు. కారణం ఆమెలో దేవునిపట్ల వున్న భక్తి శ్రద్ధలు.

మనము మనుష్యులను ఆధారము చేసుకొని, శరీరసంబంధమైన వాటిమీదనే దృష్టి పెడతావుంటాము కానీ దేవునిమీద ఆధారపడము. కానీ మనమెప్పుడైతే దేవునిపై ఆధారపడతామో అప్పుడు దేవుడు నీవు, నేను ఊహించలేని స్థితిలో మనల్ని వుంచుతాడు. ఆయనకు అసాధ్యమైనది ఏదియు లేదు ఆయన ఏమైనను చేయగల సమర్థుడు.

కనుక ప్రియసోదరీ మనము శరీరసంబంధమైన అలంకరణకు ప్రాధాన్యత ఇవ్వక ఎస్తేరువలే దేవునియెడల భయభక్తులు కలిగి లోకసంబంధమైనవాటిని తృణీకరించి, ఆత్మసంబంధమైన వాటియందు దృష్టి నిలపగలిగినప్పుడు, దేవుడు మనయందు సంతోషిస్తాడు. మనము ఆయన దీవెనలను పొందుకొంటామని మరువరాదు.

***

# సత్యమార్గము దూషింపబడుట ఎందువలన?

మూలవాక్యము:-

మరియు అనేకులు వారి పోకిరిచేష్టలను అనుసరించి నడుతురు; వీరినిబట్టి సత్యమార్గము దూషింపబడును (2 పేతు. 2:2).

ముఖ్యఉద్దేశ్యము:-

క్రీస్తునందు మన జీవన విధానము ఎలా ఉన్నదో తెలుసుకొనుట (2 కొరి. 13:5)

ఉపోద్ఘాతము:-

క్రీస్తు (సత్యము), ఆయనను కలిగినవారు సత్యవంతులు. నీతిమార్గమే క్రీస్తు మార్గము. మనము క్రీస్తును అంగీకరించినప్పుడు ఆ మార్గములో నడచుటకు క్రీస్తును అంగీకరించినది సత్యము. సత్యము దూషింపబడుట అనగా మన క్రియలనుబట్టి క్రీస్తును అన్యజనులు దూషించుట. ఎందుకనగా క్రీస్తులాంటి మనస్సు, క్రీస్తులాంటి జీవనవిధానము క్రైస్తవులలో లేనప్పుడు, క్రీస్తులో నీ విశ్వాసమును గూర్చి అన్యజనులు ప్రశ్నించినప్పుడు, నీ జీవన విధానము క్రీస్తును పోలియుండవలెను లేనిచో ప్రభువును మనమే అవమానపరచుట జరుగును.

పరిశీలనాంశములు:-

1. మాటలవలన (నాలుక). యాకో. 3:6-12, ఎఫె. 5:6, కీ. 120:3,4.
2. ప్రవర్తనవలన. 2 పేతు. 2:2, ఎఫె. 4:22-24
3. స్నేహమువలన. ఎఫె. 5:7
4. ధనమువలన. 1 తిమో. 6:9, హెబ్రీ 13:5
5. స్త్రీల వలన సత్యమార్గము దూషింపబడును. 2 తిమో. 3:6-7, సా. 31:30

చర్చనీయాంశము:-

I. మాటలవలన (నాలుక). యాకో. 3:6-12, ఎఫె. 5:6, కీ. 120:3,4

ఎ) యాకోబుచే నాలుక వివరించబడిన విధానము.

1. సర్వశరీరములోను ఇది ఒక చిన్న అవయవము. 3:5

2. దాని డాంభికము - బహుగా అదిరిపడును. 3:5

3. విస్తారమైన అడవిని చిన్న నిప్పు ఎలాగు తగులబెట్టునో నాలుక సర్వ ప్రపంచమునకు చిచ్చు పెట్టును.

బి) అగ్నిలాంటి నాలుక

1. మానవ శరీరములో భాగమై ప్రపంచమంతటిని కాల్చును. 3:6

2. ప్రకృతి చక్రమునకు చిచ్చు పెట్టును.

సి) సాధుచేయబడని నాలుక మానవ శరీరములో భాగము. 3:8

1. విషముతో నిండినది, అది నిరర్గళమైన దుష్టత్వమే. 3:8

2. నాలుక రెండుగా నుండును

ఎ) తన లాభమును ఆశించి ఒకరిని గూర్చి మంచిగా మాట్లాడును

బి) తనకు లాభము లేనప్పుడు అదే వ్యక్తిని గూర్చి చెడ్డగా మాట్లాడును

3. నీటిబుగ్గను గూర్చిన ఉదహారణ

ఎ) ఒక్క గుంటలో తీయని, ఉప్పునీరు కలిగియుండునా?

బి) ఆలాగుననే అంజూరపు చెట్టునుండి ద్రాక్షపళ్లు కాయునా?

II. ప్రవర్తనవలన సత్యమార్గము దూషింపబడును. 2 పేతు. 2:2, ఎఫె. 4:22-24

ఎ. జీవన విధానములో. కొల. 1:12, 1 థెస్స. 2:12

బి. జ్ఞానముతో నడుచుకొనుట. ఎఫె. 5:15, కొల. 4:5, 1 థెస్స. 4:1-2

III. స్నేహమువలన సత్యమార్గము దూషింపబడును. ఎఫె. 5:7

ఎ. దుష్టసాంగత్యము మంచి నడవడికను చెరుపును. 1 కొరి. 15:33

బి. వ్యర్థమైన మాటలు చెప్పువానితో స్నేహము చేయకుడి. ఎఫె. 5:6,7

సి. క్రీస్తు బోధ కాక వేరొక బోధ చేయువారితో స్నేహించకుడి. 2 యోహా.9,10

డి. అవిశ్వాసులతో జోడుగా నుండకుడి. 2 కొరి. 6:14-16

ఇ. జారులైన సహోదరులతో స్నేహము చేయకు. 1 కొరి. 5:11

IV. ధనమువలన సత్యమార్గము దూషింపబడును. 1 తిమో. 6:9, హెబ్రీ 13:5

ఎ. ధనాపేక్ష సమస్త కీడులకు మూలము. 1 తిమో. 6:10

బి. అన్యాయముగా లాభము సంపాదించువానికి శ్రమ. హబ. 2:9

సి. తన ఆస్తియే ప్రాపకమని నమ్మినవానివలన. కీ. 49:6

డి. నీ ధనమెక్కడ ఉండునో అక్కడనే నీ హృదయముండును. మత్త. 6:21

ఇ. దేవునికి, సిరికి దాసులు కానేరరు. మత్త. 6:24.

V. స్త్రీల వలన. 2 తిమో. 3:6

1. అందము మోసకరమైనది. సామె. 31:30. 1తి.3:11
2. మూఢురాలు వలన. సా.14:1, 27:15
3. వదరు బోతులైన స్త్రీల వలన. 1 తిమో. 5:13

ముగింపు:-

నీవు క్రైస్తవుడైనచో నీ సకల ప్రవర్తనలో దేవునికి నమ్మకముగా నుండవలెనన్న దేవుడు నీ ప్రవర్తనవలన, మాటవలన, స్నేహితులవలన, ధనమువలన, స్త్రీలవలన దూషింపబడకుండా నీవు జాగ్రత్తగా నుండుట అవసరము.

***

చెప్పండి ప్రోత్సహించండి పంపించండి

# ఉచిత బైబిల్ ట్రైనింగ్

## పి.టి. స్కూలునందు

## పురుషులకు, స్త్రీలకు అడ్మిషన్స్ జరుగుచున్నవి

→ 1 సం॥ (D.Th.) లేదా 2 సం॥ (B.Th.) తెలుగు మీడియం బైబిల్ ట్రైనింగ్ కొరకు

విద్యార్హతలు : పదవ తరగతి ఫెయిల్ లేక ఆ పైన

→ 1 సం॥ (D.Th.) లేదా 3 సం॥ (B.B.S. or B.D.) ఇంగ్లీషు మీడియం బైబిల్ ట్రైనింగ్ కొరకు

విద్యార్హతలు : ఇంటర్ ఫెయిల్ లేక ఆ పైన

**(గ్రీకు, ఇంగ్లీషు నేర్పుట మా ప్రత్యేకము)**

**చేతివృత్తులు** : 1) టైపు 2) టైలరింగ్ 3) కంప్యూటర్ 4) టి.వి. & సెల్‌ఫోన్ నేర్పబడును.

→ **నెలకు 5 రోజుల బైబిల్ ట్రైనింగ్**

వయస్సుతో సంబంధం లేదు, సంఘబేధం లేదు, అన్ని మతశాఖలవారికి మా ఆహ్వానం

పెండ్లి అయినవారు, సంఘకాపరులు లేక సువార్తికులకు మాత్రమే

విద్యార్హతలు : పదవ తరగతి లేక ఆ పైన

**ఒరిజనల్ టి.సి. లేదా మార్క్‌లిస్ట్‌గాని తప్పనిసరిగా తీసుకొనిరావలెను**

## అందరికి నెలసరి స్టైఫండ్ రూ.600

## అందరికి ఉచిత భోజనము, వసతి ఏర్పాటుచేయుబడును

స్తుతి కలుగును గాక

ఆసక్తి గలవారు ఈ క్రింది చిరునామాను సంప్రదించండి

డైరెక్టర్, పి.టి.స్కూలు, తూరంగి, కాకినాడ-16

సెల్: 9849031095, 9441754711

email: **kedarisetti_2000@yahoo.com**

website: www.preacherstrainingschool.in

# బైబిల్‌విద్యనందు ఆసక్తి కలిగినవారందరికి గొప్ప సువర్ణావకాశం

## దూరవిద్యాభ్యాసము ద్వారా బైబిల్ తర్ఫీదు (డిస్టన్స్ ఎడ్యుకేషన్) సంఘ భేదము లేదు

### మీ ఇంటివద్ద నుండి B.Th. డిగ్రీ పొందవచ్చును

### కోర్సు వ్యవధి : 18 నెలలు, 4 సెమిస్టర్స్ తెలుగు మీడియం

**గమనిక** ఇందు జాయిన్ అవుటకు స్త్రీ, పురుషులకు అవకాశము కలదు. ఏ మతశాఖవారైనా జాయిన్ కావచ్చును ఆసక్తి గలవారు మా వద్దకు వచ్చి బుక్స్ కొనుక్కున్నట్లైతే రూ.750 అగును లేక ఈ దిగువ బ్యాంక్‌లో రూ.850 బుక్స్ కాస్ట్ + పోస్టేజ్‌కి పే చేసిన యెడల మిమ్ములను జాయిన్ చేసుకొని మీకు కావలసిన మెటీరియల్ అంతా ఇంటికి పంపించగలము. వివరములకు 9441754711 సంప్రదించగలరు.

| |
|---|
| **ది సౌత్ ఇండియన్ బ్యాంక్, కాకినాడ** |
| RTGS Code: SIBL0000126 , అకౌంట్ నెం. 0126053000006977 |

**Phone Pay or Google Pay No. 9441754711**

**మరియు అడ్రస్ పంపించగలరు**

సెమిస్టర్ పరీక్షలు ప్రతీ సంవత్సరం ఏప్రిల్ ఆఖరి వారము మరియు డిశంబరు రెండవ వారములో జరుగును. పరీక్షలు మూడు రోజులు (మంగళ, బుధ, గురు) జరుగును. ఈ మూడు రోజులు మీకు భోజనము మరియు వసతి ఉచితము.